The NSS Unit-I, II & III in association with IQAC Celebrates **"International Yoga Day** "in our college Campus on **21/06/2023** in this event chief guests are Smt.Sruthi Sandeep, Yoga Trainer from Sivananda Yogaashramam, Madhya Pradesh, Sri.N.Venkata Samba Siva Rao,Founder of Sudheer Timber Depot and M.Srinivas,Vasavi Club President, Vuyyuru.











జీవనశైలిని పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే మొత్తం

# యోగా విద్యతో అనారోగ్యాలు దూరం



పెనమలూరు, జూన్ 21(ప్రభ న్యూస్) : స్థానిక ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగము వారి ఆధ్వర్యంలో ఇషా ఫౌండేషన్, విజయవాడ వారి సౌజన్యంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా సాధన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్. లలిత ప్రియాంక గారు (యోగా గురువు) మరియు వంశీమోహన్ ఫౌండేషన్ వాలంటీర్, విజయవాడ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ అష్టాంగ యోగా మార్గాలను పాటించే విధానాన్ని,వివిధ ఆసనాల గురించి వివరించారు యోగా దినచర్యలో భాగం కావాలని, యోగా విద్యను ఆచరించడం వల్ల వ్యక్తితో పాటు ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం జరుగుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ఎల్.లలిత ప్రియాంక విద్యార్థిని విద్యార్థులచే వివిధ యోగా ఆసనాలును సాధన చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవి. కడియాల మాట్లాడుతూ మానసిక, శారీరక, దృష్టిసామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా విద్యార్థిని విద్యార్థులు వివిధ విభాగాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.సమాజానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ , డైరెక్టర్ డి కె ఆర్ కె రవి ప్రసాద్ కార్యదర్శి ధనేకుల భవాని ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ఇంచార్జ్ డి. హేమ , రావి సురేష్ బాబు, హెచ్ ఓడి మెకానికల్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గోగం రాజు పాల్గొన్నారు.

**ఏజీ అండ్ ఎస్‌జీలో..**

తోట్లవల్లూరు, జూన్ 21 (ప్రభన్యూస్) : స్థానిక అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మరియు చెరుకు రైతుల సిద్దార్థ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా యోగా పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివానంద యోగ వేదాంత ఆశ్రమం నుండి యోగా శిక్షకు రాలైన శృతిసందీప్, ఎంపి వ్యాసి యోగాపై కలిగే ప్రయోజనాలను తెలియజేసారు. యోగా అవసరాలను ఆసనాలు వేసి మరీ చూపించారు.





ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీరాం మాట్లాడుతూ యోగా నిత్యం చేయడం వలన ఆరోగ్య సమస్యలు లేకుండా శారీరక రుగ్మతలు కనిపించకుండా జీవించవచ్చునని కనుక యో గా పట్ల ప్రతి ఒక్కరూ ఆశక్తి చూపి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకో వాలని తెలిపారు. యోగా నేర్చుకుంటున్న విద్యార్థులకు ఈ కార్యక్రమంలో యాక మూరు తుది టింబర్ డిపో అధినేత నూకల వెంకటసాంబశివరావు ప్రత్యేకంగా కుట్టిం చిన టీషర్టులను, జ్ఞాపికలను ప్రధానం చేసారు. అందరూ యోగా పట్ల ఆసక్తి పెంచు కోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాలల డైరెక్టర్ డిజెపి వినయ్‌కుమార్, కళాశాల ఎన్‌సిసి యూనిట్ ఆఫీసర్ కె.శేఖర్‌బాబు, ఎంఎల్ ఎస్ కుమారి, ఎండి నూర్, జి.వంశీ, ఎన్‌సిసి అధికారి శ్రీరాం తేజ్‌లు పలువు రు అద్యాపకులు బి.గోపిచంద్, ఆర్‌వి ఫిలూర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమారి మృతి

## ఆశ్రమ స్థల పరిశీలన

ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి(ప్రసన్న), ఇన్‌చార్జ్ ...